ప్రజాశక్తి

సోమవారం 27 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

విజన్-2047 అమలుకు కృషి

- త్యాగధనుల స్ఫూర్తితో 'ప్రకాశిద్దాం'
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా పేదరిక నిర్మూలన, మౌళిక సౌకర్యాల అభివద్ధి, వనరుల సమర్ధ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ వంటి పది సూత్రాలను దష్టిలో వుంచుకొని రాబోయే ఐదు సంవత్సరాలలో 15 శాతం కంటే ఎక్కువ వద్ధి రేటుతో జిల్లాలో సమ్మిళిత అభివద్ధి సాధన లక్ష్యంగా ప్రణాళికను రూపొందించామని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఎందరో త్యాగధనులు జిల్లా అభివృద్ధికి పాటుపడ్డారని, వారి స్ఫూర్తితో ప్రకాశం జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టి కృషి సమగ్రాభివృద్ధికి బాటలు వేద్దామని ఆమె పిలుపు నిచ్చారు. దేశ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని ఆమె స్వీకరించారు. వేడుకలలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్ళ లోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని, 3లో

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో
జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

- బాపట్ల కలెక్టర్ వెంకట మురళి
- వైభవంగా 'గణతంత్ర' వేడుకలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా సమగ్రాభివృద్ధికి పలు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ జె.వెంకటమురళి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వాహనంపైకి ఎక్కి పోలీస్ కవాతును ఆయన పరిశీలించారు. వేడుకలు జరుగుతున్న మైదాన ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. పోలీసుల నుంచి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల వారసులను శాలువాలు, పుష్పమాలలతో ప్రత్యేకంగా సన్మానించారు. జిల్లా యంత్రాంగం నిర్వహించిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రజల కరతాల ధ్వనులతో పోలీస్ కవాతు మైదానం మార్మోగింది. సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. వేడుకలు నిర్వహించిన పోలీస్ కవాతు మైదాన ప్రాంతమంతా జాతీయ జెండాలతో రెపరెపలాడాయి. డ్రోన్ ద్వారా జాతీయ పతాకం గగనతలంలో ఆవిష్కరించేలా అధికారులు ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

ప్రగతిని చాటుతూ వివిధ శాఖలు రూపొందించిన శకటాల ప్రదర్శనలు ప్రజలకు 2లో

మాట్లాడుతున్న రమాదేవి

లెనిన్ స్ఫూర్తితో సమస్యలపై పోరాటాలు కొనసాగిద్దాం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి 3లో

'ఏలూరి'కి శుభాకాంక్షలు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఆదివారం మార్టూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు.

- ప్రజాశక్తి, మార్టూరు రూరల్

స్వామినాథన్ కమిటీ
సిఫార్సులు అమలుచేయాలి

- దోపిడీలో బ్రిటిష్ వారికీ, బిజెపి పాలకులకు తేడా లేదు..
- సంయుక్త కిసాన్ మోర్చా నిరసన ర్యాలీలో పలువురు వక్తలు
- విజయవంతంగా ట్రాక్టర్, బైక్‌లతో ర్యాలీ

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, రైతులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దేశంలో రైతాంగాన్ని, కార్మికులను, వ్యవసాయ కార్మికులను, ప్రజలను దోపిడీ చేయడంలో బిజెపి పాలకులు బ్రిటిష్ వారిని మించిపోయారని పలువురు నేతలు ధ్వజమెత్తారు. గణతంత్ర దినోత్సవం నిరసన దినోత్సవంగా జరుపుకొనే దుస్థితి ఏర్పడిందని ఉద్యమ నేతలు అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ప్రకాశం జిల్లా సంయుక్త కిసాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఒంగోలులోని మినీ స్టేడియం వద్ద నుండి నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్, చర్చి సెంటర్, మిరియాలపాలెం సెంటర్, ట్రంకు రోడ్డు మీదుగా మస్తాన్‌దర్గా, పాత కూరగాయల మార్కెట్, శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ మీదుగా అద్దంకి బస్టాండ్ వరకు సాగింది. తొలుత మినీ స్టేడియం వద్ద చుండూరి రంగారావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి.ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ వారికి, బిజెపి వారికి కేవలం పాలనలో తప్ప దోపిడీలో ఎటువంటి తేడా లేదన్నారు. బ్రిటిష్ వారు ప్రజల మధ్య విద్వేషాలు సష్టించి, ప్రజలను విభజించి పాలించిన తీరుగా ప్రస్తుతం దేశంలోని 3లో

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

కనువిందు చేశాయి. ప్రజలకు అవగాహన కల్పించేలా శకటాల ముందు వైపు అధికారులు విస్తతమైన ప్రచారాలతో ప్రదర్శన నిర్వహించారు. విద్యాశాఖ శకటానికి కలెక్టర్ ప్రథమ బహుమతి అందించారు. వైద్య, ఆరోగ్య శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, అన్న క్యాంటీన్లతో రూపొందించిన మున్సిపాలిటీ శకటం తతీయ బహుమతిని సొంతం చేసుకుంది. సారే జహాసే అచ్చా అంటూ నర్సాయపాలెం అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. బేటి పడావో బేటి బచావో అంటూ బాలికల సంరక్షణపై ఏపీఆర్ఎస్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఎన్‌సిసి క్యాడెట్ల ప్రదర్శనతో కలెక్టర్ చేతుల మీదుగా తతీయ బహుమతి పొందారు. జిల్లా అభివద్ధికి విశేషంగా కషి చేసిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను, కష్ణానది వరద విపత్తులో అవిశ్రాంతంగా పనిచేసిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రశంసా పత్రాలతో ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించే హక్కులు, సమన్యాయం లభించాయని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ అభివద్ధి వైపు అడుగులు వేయాలని కలెక్టర్ చెప్పారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వం, సమన్యాయం ప్రతి ఒక్కరికి అందాలని రాజ్యాంగం హక్కు కల్పించిందన్నారు. స్వాతంత్ర్యం కొరకు ప్రాణాలర్పించిన వారిని స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. జాతీయ పండుగ అందరిలో సంతోషాన్ని నింపిందన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారి అభివద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జిల్లా అభివద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ఆయన వివరించారు. బాపట్ల జిల్లా అన్ని రంగాలలో అభివద్ధి బాటలో పయనిస్తుందన్నారు. అభివద్ధిలో స్వచ్ఛందసంస్థలు, ఆయా రంగాల ప్రతినిధులు భాగస్వాములవుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్, అదనపు ఎస్పి విఠలేశ్వర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MANCHIKANTI ENDIRA** (Old Name) resident of D.No. 3-23,Tempul Street, Pamuru, Prakasam District, (A.P) declare that I have changed my name as **MANCHIKANTI INDRAVATHI** (New Name)

W/o **MANCHIKANTI VENKATESWARLU**

పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా పామూరు మండలం తిరగల దీన్నే గ్రామస్తుడైన చిన్ని గారి బాబు తండ్రి రాజా అను నేను నిజామాబాదు నుండి కారులో పామూరు వస్తుండగా కారుపైన ఉన్న బ్యాగు క్రింద పడి పోయింది. ఆ బ్యాగులో నాపాస్‌పోర్ట్ నెం.J 2818719 రు గల ఈ పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన చో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
చిన్నిగారి బాబు తండ్రి రాజా
H.no.1-55,
తిరగల దీన్నే గ్రామం,
పామూరు మండలం, ప్రకాశం జిల్లా,
సెల్:9676405245.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 170/2023

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, అయినముక్కుల బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, అయినముక్కుల .... వాది

వర్సెస్

1) దొడ్డా చంద్రశేఖరరెడ్డి
2) యిలకోటి కొండారెడ్డి .... ప్రతివాదులు

అడ్రసు
డి.1) దొడ్డా చంద్రశేఖరరెడ్డి, తండ్రి: చెన్నారెడ్డి, ఇంటి నెం: 3-165ఎ, దోర్నాల పోస్టు, మరియు మండలం, ప్రకాశం జిల్లా.
2) యిలకోటి కొండారెడ్డి, తండ్రి: కోనయ్య, తమ్మడపల్లి గ్రామం, గుర్రపుశాల పోస్టు, యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు దావాను వాది ప్లెయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తము దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 10-02-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 10-02-2025
మార్కాపురం
వై.వెంకటేశ్వరరెడ్డి
వాది తరపు న్యాయవాది
మార్కాపురం.

సి.పి.సి. ఆర్డర్ 22 రూల్ 4 నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం: 741/2024
ఇన్
ఓ.ఎస్.నెం: 171/2018

చింతకుంట రాము మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు

వర్సెస్

తెలగాని బాలమ్మ మరియు 6 ఇతరులు .... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
ఆర్-7,
జక్కా లక్ష్మీదేవి, భర్త: రాము, వయసు: 50 సం॥
నివాసం: గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది తెలగాని బాలమ్మ చనిపోయినందున, ఆమె వారసురాలిగా నిన్ను దావాలో 7వ ప్రతివాదిగా చేర్చమని వాదులు/పిటీషనర్లు పిటీషను దాఖలు చేసినందున, ఇందు విషయమై నీకు పలుమార్లు సి.పి.సి. ఆర్డర్ 22 రూల్ 4 ప్రకారం నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణము చేత ఈ దిన పత్రికలోని నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 07-02-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు ఐ.ఎ.నెం:741/2024 పిటీషన్‌ను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 07-02-2025
మార్కాపురం
వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం.
సెల్ : 9440510490.

దావా సమను
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 393/2024

లోకసాని శ్రీనివాసరెడ్డి ..... వాది

వర్సెస్

బొందిలి బలరామ్‌సింగ్ (చనిపోయినందున వారసులు) బొందిలి లక్ష్మీబాయి మరియు 4 ఇతరులు ..... ప్రతివాదులు

టు,
డి-2,
బొందిలి పవన్‌కుమార్,
తండ్రి: బొందిలి బలరామ్‌సింగ్,
వయసు: 39 సం॥, హిందూ,
నివాసం: డోర్ నెం: 6-321, వడ్డె బజారు ఎదురు వీధి, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం అనగా మీ తండ్రి గారు బొందిలి బలరామ్‌సింగ్ వాది వద్ద 01-03-2022వ తేదీన రూ. 3,44,000:00లు తీసుకొని వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీని గూర్చి పై కోర్టులో, పై నెంబరున, వాది దావాను దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ దిన పత్రికలోని దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 11-02-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 11-02-2025
మార్కాపురం
వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9440510490.

సి.పి.సి. ఆర్డర్ 38 రూల్ 5 నోటీసు
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం: 885/2024
ఇన్
ఓ.ఎస్. నెం: 393/2024

లోకసాని శ్రీనివాసరెడ్డి ..... పిటీషనర్

వర్సెస్

బొందిలి బలరామ్‌సింగ్
(చనిపోయినందున వారసులు)
బొందిలి లక్ష్మీబాయి మరియు 4 ఇతరులు
.... రెస్పాండెంట్స్

టు,
డి-2,
బొందిలి పవన్‌కుమార్ సింగ్,
తండ్రి: బొందిలి బలరామ్ సింగ్,
వయసు: 39 సం॥, హిందూ,
నివాసం: డోర్ నెం: 6-321, వడ్డె బజారు ఎదురు వీధి, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం అనగా మీ తండ్రి గారు బొందిలి బలరామ్‌సింగ్ వాది వద్ద 01-03-2022వ తేదీన రూ. 3,44,000.00లు తీసుకొని వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీని గూర్తి పై కోర్టులో, పై నెంబరున వాది దావాను దాఖలు చేస్తూ,మీ తాలూకు ఐ.ఎ. నెం: 885/2024 పిటీషను దాఖల షెడ్యూలు ఆస్తిని జప్తు చేయమని కోరుతూ పిటీషనరు/వాది దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై నీకు పలుమార్లు సి.పి.సి. ఆర్డర్ 38 రూల్ 5 నోటీసులు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ దిన పత్రికలోని నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 11-02-2025వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 11-02-2025
మార్కాపురం
వి.శ్రీనివాసరావు
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9440510490.

ప్రకటన

మా ఖాతాదారులు శ్రీ సనాల శివశంకర్, శ్రీ సనాల శ్రీనివాసులు, మరియు ఇతరులు. 3వ వార్డు, మార్కాపురం మున్సిపాలిటీ, తూర్పు సరిహద్దులో ఉన్న కొట్టం యొక్క సంపూర్ణ యజమానులు మరియు యజమానులు: చక్కా బాలయ్య తదితరులు, దక్షిణం: రస్తా, పడమర: జక్కా మల్లయ్య యొక్క వరండా, ఉత్తరం: జక్కా నారాయణ మొదలైన వారు. తూర్పు నుండి పడమర 7 గజాల, దక్షిణం నుండి ఉత్తరం 15 గజాలు. నా క్లయింట్లు ఓ.ఎస్‌లో విజయం సాధించారు. 1986లో నెం: 163 కోర్టు జిల్లా మునిసిఫ్ కోర్టు, మార్కాపూర్ తీర్పు మరియు డిక్రీ ద్వారా ఫైల్‌పై. 13-10-2009. పేర్కొన్న తీర్పు మరియు డిక్రీ ఎ.ఎస్.లో ధృవీకరించబడ్డాయి. 6వ అదనపు జిల్లా జడ్జి, మార్కాపురం కోర్టు యొక్క ఫైల్‌పై 2012 నం. 44 మరియు 05-09-2012న అప్పీల్‌ను కొట్టివేసింది. అమరావతిలోని గౌరవనీయమైన హైకోర్టులో 2013 రెండవ అప్పీల్ నంబర్ 116 పెండింగ్‌లో ఉందని, అది తుది విచారణకు రాబోతోంది. ఈ దశలో అప్పీలుదారుడు పున్నోజ్యు పిచ్చయ్య తనకు ఎటువంటి హక్కు లేని నోటీసు షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతం చేస్తానని గ్రామంలో ప్రకటించాడు. అందుకని, పున్నోజ్యు పిచ్చయ్యతో నోటీసు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎలాంటి విక్రయ లావాదేవీలు జరపవద్దని సామాన్య ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎవరైనా నా క్లయింట్‌ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, అటువంటి వ్యక్తులు సివిల్ మరియు క్రిమినల్ చట్టం క్రింద ప్రాసిక్యూట్ చేయబడతారు. మరియు దాని ఖర్చు మరియు పర్యవసానాలకు వారు బాధ్యత వహిస్తారు.

ఇట్లు
ఎం.ఆర్.ఎస్.శ్రీనివాస్
న్యాయవాది.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.A.No. 81/2023
in
E.P.No.31/2023
in
O.S.No.101/2017

Between:-
యర్రవరపు అక్కయ్య తండ్రి లేట్ అంకమ్మ అలియాస్ చిన్న అంకమ్మ వయసు 43 సం.లు, వ్యవసాయం, **నివాసం** : సర్వోదయ కాలనీ, వేటపాలెం గ్రామం & మండలం ....పిటిషనర్/D.H.R

మరియు

1) కోట మస్తాన్ రెడ్డి, తండ్రి భీమారెడ్డి వయసు 70 సం.లు, నివాసం : పాతచీరాలగ్రామం,చీరాల మండలం.
2) లేళ్ల కోటి నాగేశ్వరరావు (died)
3) పెండెం హేమలత (EP not failed against this JDR)
4) లేళ్ల విజయలక్ష్మి భర్త లేటు కోటి నాగేశ్వరరావు వయసు 55 సం.లు.
5) లేళ్ల శివయ్య తండ్రి లేటు కోటి నాగేశ్వరరావు వయసు 30 సం.లు.
6) లేళ్ల రాధిక తండ్రి లేటు కోటి నాగేశ్వరరావు వయసు 28 సం.లు.

4 to 6 వారియొక్క నివాసం: జాండ్రపేట-పోస్టు, దేవాంగపురి-పంచాయితీ, చీరాల మండలం ....రెస్పాండెంట్స్

పై నంబరు E.P.లో, 2వ J.D.R. చనిపోయినందున, పైతెల్పిన 4టు 6 రెస్పాండెంట్స్ ని అతని తరపు వారసులుగా మెయిన్ E.P. లో J.D.R. s గా చేర్చుటకు అనుమతివ్వమని కోరుతూ , D.H.R. L.R.పిటీషన్ దాఖలు చేసినందున, పై తెల్పిన 6వ రెస్పాండెంట్ అయిన మీకు పైనంబరు 'లీగల్ హెయిర్స్ పిటిషన్' లో ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.30-01-2025న ఉదయం. 10-30 ని.లకు మీరు స్వయముగాకాని లేక మీఅడ్వకేట్ ద్వారా కానీ పైతెల్పిన కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనిచో పైనంబరు E.A,ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

చీరాల
ది : 25-01-2025

ఇట్లు
కొణికి శేషగిరిరావు
D.H.R తరపు అడ్వకేట్
CHIRALA-523155
సెల్ : 9440707914

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం: 2/23
ఇన్
ఓ.ఎస్.నెం: 80/2018

గుర్రం రామారావు ...... డి.హెచ్.ఆర్

వర్సెస్

తిరువీధి పెద్ద వెంకటేశ్వర్లు (చనిపోయినందున ఇతని వారసులు)
1) తిరువీధి సుధారాణి,
2) తిరువీధి విద్యాసాగర్
3) తిరువీధి సత్యనారాయణ .... జె.డి.ఆర్స్

అందరూ హిందువులు, ట్రేడర్స్.
డోర్ నెం: 10-464-హెచ్1, బిఎంపిఎస్ ట్రాన్స్‌పోర్టు దగ్గర విజయాటాకీస్ రోడ్డు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్... 2వ జె.డి.ఆర్ తిరువీధి విద్యాసాగర్‌నకు నోటీసు జారీ చేయు నిమిత్తం బత్తా కట్టి ఎన్ని పర్యాయములు జె.డి.ఆర్. నోటీసు తీసుకొనుట లేదు. అందుకు గానూ కోర్టు వారు మీకు నోటీసులను పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమన్నారు. కోర్టు వారు కోరిన విధముగా పబ్లికేషన్ ద్వారా తలియజేయడమైనది. మీరు 06-02-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు కోర్టుకు మీరు గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరుపడి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఆకుల ఉషశ్రీ
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9676864272.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.A.No. 82/2023
in
E.A.No. 81/2023
in
E.P.No.31/2023
in
O.S.No.101/2017

Between:-
యర్రవరపు అక్కయ్య తండ్రి లేట్ అంకమ్మ అలియాస్ చిన్న అంకమ్మ
వయసు 43 సం.లు, వ్యవసాయం,
నివాసం: సర్వోదయ కాలనీ, వేటపాలెం గ్రామం & మండలం ....పిటిషనర్/D.H.R

మరియు

1) కోట మస్తాన్ రెడ్డి, తండ్రి భీమారెడ్డి వయసు 70 సం.లు, నివాసం : పాతచీరాలగ్రామం, చీరాల మండలం.
2) లేళ్ల కోటి నాగేశ్వరరావు (died)
3) లేళ్ల విజయలక్ష్మి భర్త లేటు కోటి నాగేశ్వరరావు వయసు 55 సం.లు.
4) లేళ్ల శివయ్య తండ్రి లేటు కోటి నాగేశ్వరరావు వయసు 30 సం.లు.
5) లేళ్ల రాధిక తండ్రి లేటు కోటి నాగేశ్వరరావు వయసు 28 సం.లు.

3 to 5 వారియొక్క నివాసం: జాండ్రపేట పోస్టు, దేవాంగపురి పంచాయితీ, చీరాల మండలం ......రెస్పాండెంట్స్

పైనంబరు E.P.లో, 2వJ.D.R. చనిపోయి నందున, పైతెల్పిన 3 టు 5 రెస్పాండెంట్స్ ని అతని తరపు వారసులుగా చేర్చుటకు అనుమతి వ్వమని కోరుతూ D.H.R. పిటీషన్ దాఖలు చేసినందున, పై తెల్పిన 5వ రెస్పాండెంట్ అయిన మీకు పైనంబరు 'లీగల్ హెయిర్స్ పిటిషన్'లో ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.30-01-2025న ఉదయం.10-30 ని.లకు మీరు స్వయముగా కాని లేక మీఅడ్వకేట్ ద్వారా కానీ పైతెల్పిన కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనిచో పైనంబరు E.A,ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

చీరాల
ది : 25-01-2025

ఇట్లు
కొణికి శేషగిరిరావు
D.H.R తరపు అడ్వకేట్
CHIRALA-523155
సెల్ : 9440707914

లెనిన్ స్ఫూర్తితో

సమస్యలపై పోరాటాలు కొనసాగిద్దాం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి పిలుపు

ప్రజాశక్తి - బాపట్ల

లెనిన్ స్ఫూర్తితో కర్షకులు కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు కొనసాగిద్దామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు.ఆదివారం కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా బాపట్లలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో పెట్టుబడి.. ప్రజాస్వామ్యం.. అనే అంశంపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఏర్పాటు చేసిన సదస్సుకు కు ఆమె హాజరయ్యారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కే. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో రమాదేవి మాట్లాడుతూ సోషలిస్ట్ విప్లవ నాయకుడు, ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఏడాది మొత్తం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో కారల్ మార్క్స్, ఎంగెల్స్ లు రచించిన, ప్రతిపాదించిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని తొలుత సోవియట్ రష్యాలో విప్లవ పోరాటం ద్వారా అధికారంలోకి తెచ్చిన ఘనత కామ్రేడ్ లెనిన్ కు చెందుతుందన్నారు. నిరంతర అధ్యయనం, సిద్ధాంత పటిష్టత, దానిని ఆచరణలో సక్రమంగా అమలు చేసే విధానం లెనిన్ ఆచరించి చూపించారని పేర్కొన్నారు. విప్లవ పథంలో అపజయాలు ఎదురైన వాటిని పాఠాలుగా తీసుకొని, లక్ష్యం చేరేవరకు కూడా పోరాడిన నాయకుడు లెనిన్ అన్నారు. కార్మిక, కర్షక మైత్రి ప్రజలను భాగస్వాములు చేయడం ద్వారానే కమ్యూనిస్టు పార్టీని అధికారంలోకి తీసుకు రాగలమని, తద్వారా సోషలిజం, సమానత్వం సాధించగలమని తెలిపారని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ రంగంపై దాడి జరుగుతుందన్నారు.కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. అదేవిధంగా కార్మిక హక్కులను కాలరాసి, నాలుగు లేబర్ కోడులను తెచ్చి శ్రమదోపిడి చేయాలని చూస్తున్నారన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో విప్లవ పథంలో ముందుకు సాగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యలను పరిష్కరించుకుందామన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ మరింతగా బలపడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు పరం చేయాలనే కుట్రలను ప్రజాస్వామ్య వాదులు తిప్పి కొట్టాలన్నారు. సదస్సులో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కష్ణమోహన్, సిహెచ్ మజుందార్ ,జిల్లా కమిటీ సభ్యులు పి. కొండయ్య, న్యాయవాది జెడ్ బాషా, సమాజ్ వాది పార్టీ జిల్లానాయకులు గొర్ల శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు ఎన్. కోటేశ్వరావు ,సుభాని, సుభాషిని, లెనిన్ , లక్ష్మణ, పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలుచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

బిజెపి ప్రభుత్వం కూడా ప్రజల మధ్య కులాలు, మతాల విద్వేషాలను రగిలిస్తుందని ఆరోపించారు. 13 నెలల పాటు ఢిల్లీ పరిసర ప్రాంతాలలోనే కాకుండా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సాగిన రైతాంగ ఉద్యమానికి భయపడిన మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు, రైతాంగ డిమాండ్లను ఆమోదిస్తున్నట్లు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలుకు రైతు ఉద్యమ నేత దల్లేవాల్ 58 రోజుల పాటు ఉద్యమం చేపట్టడంతో సుప్రీంకోర్టు నాలుగు సార్లు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసిందని గుర్తు చేశారు. అయినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్చించిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశాన్ని పాలించే నైతిక హక్కు బిజెపికి లేదన్నారు. రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపిని ఇంటికి పంపేందుకు దేశంలోని అన్ని శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు మొత్తం కార్పొరేట్ కంపెనీల గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నమే అన్నారు. ఏపీ రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలితకుమారి మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల, ప్రజా సమస్యల పట్ల కేంద్రంలోని బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. వీటి వల్ల కార్మికులు కనీసం సంఘం పెట్టుకునే హక్కును కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ బిజెపి ప్రజా పాలనకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం సుభిక్షంగా ఉన్నప్పుడే వ్యవసాయ కార్మికులు కూడా సుఖంగా ఉంటారన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి చూపుతున్న ఉపాధి హామీ పని దినాలు పెంచడమే కాకుండా, కూలి రేట్లు పెంచాలని, పట్టణ ప్రాంత పేదలకు పథకం వర్తించేలా విస్తరించాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు చావలి సుధాకర్‌రావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను కాపాడుతూ, వారి మనుగడకే అడ్డుగా నిలుస్తున్న అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్టీయు జిల్లా నాయకులు ఎంఎస్.సాయి మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు హక్కులు కోల్పోయారన్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోడూరి నాంచార్లు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.140 లక్షల కోట్లు కార్పొరేట్ శక్తుల బకాయిలను రద్దు చేసిన కేంద్రం రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వలేదా.? అని ప్రశ్నించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళలు పని చేసే ప్రాంతాల్లో వేధింపులు ఎక్కువ అవుతున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేఎన్‌పిఎస్ జిల్లా కార్యదర్శి జార్జ్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల లక్షల కోట్ల బకాయిలు రద్దు చేస్తున్న కేంద్రం పేదల రుణాలను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు శేషయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలతోపాటు పింఛనర్లను కూడా మోసం చేస్తోందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఉద్యమంలో తాము భాగస్వామ్యం అవుతామని సంఘీభావం ప్రకటించారు. ర్యాలీ ముగింపు సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ సమస్యల సాధనకు ఐక్య ఉద్యమాలే శరణ్యమన్నారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ నాయకులు ఎస్డి సర్దార్, సలార్, ఏఐటీయూసీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు పద్మ, చొప్పర జాలన్న, చొప్పర సాగర్, పరిటాల కోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుజ్జూరి జయంతి బాబు, పెంట్యాల హనుమంతరావు, చెరుకూరి వాసు, భీమవరపు సుబ్బారావు, పిన్నిక శ్రీను, దాసరి సుందరం, వేజెండ్ల శివరాం, దాసరి అంకయ్య, కొంపర్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచిగా శ్రీశైలపతినాయుడుకు పురస్కారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పురస్కారం అందుకుంటున్న శ్రీశైలపతినాయుడు

వెంకటాద్రిపాలెం సర్పంచి బోడా శ్రీశైలపతి నాయుడు ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతులు మీదుగా ఉత్తమ సర్పంచ్‌గా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడును ఘనంగా సత్కరించి ఉత్తమ సర్పంచ్‌గా గౌరవ పురస్కారం అందజేశారు. పురస్కారం అందుకున్న శ్రీశైలపతి నాయుడు మాట్లాడుతూ ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో పాటు ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.

విజన్-2047 అమలుకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

సరైన విద్య, భద్రతకు భరోసా కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే సంకల్పంతో 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాలను, గ్రామాలను వ్యర్థ రహిత, పరిశుభ్ర పట్టణాలుగా గ్రామాలుగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా జిల్లాను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జిల్లాగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జిల్లాగా తీర్చి దిద్దడానికి కషి జరుగుతోందన్నారు. .

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

సమస్యలపై ప్రజల నుండి అందిన వినతులను సత్వరమే పరిష్కరించటానికి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' కార్యక్రమాన్ని ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. 2024 జూన్ 2024 నుండి అందిన 32,172 ఫిర్యాదులలో ఇప్పటివరకు 13,726 ఫిర్యాదులను పరిష్కరించామని, మిగిలిన 18,446 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రెవెన్యూ సదస్సులు నిర్వహణ

జిల్లాలోని 38 మండలాల్లోని 826 రెవిన్యూ గ్రామాలలో 2024 డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 9 వరకు రెవెన్యూ సదస్సులు జరిగాయన్నారు. ఈ సదస్సులలో 16,808 ఫిర్యాదులు రాగా వాటిలో 3,706 పరిష్కరించామన్నారు. మిగిలిన 13,102 ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వ్యవసాయ రంగ అభివృద్ధికి చర్యలు

జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు సాగు అర్హత పత్రాలు, ఈ-క్రాప్ నమోదు, ఎరువులు, పురుగుమందులు, పొలంబడి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. డాక్టర్ యస్.టి.ఆర్ వైద్య సేవలో ఇప్పటి వరకు 28,670 మందికి రూ.21.73 కోట్లతో సర్జరీలు చేశామన్నారు. విద్యాశాఖలో సంస్కరణలు అమలుచేస్తున్నామని, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును వనరుగా తీసుకొని పశ్చిమ ప్రకాశంలో మంచినీటి సమస్యకి శాశ్వత పరిష్కారానికి చర్యలు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ మొదటి దశ పనులను 2026 జూన్ 2026 నాటికి పూర్తి చేసి జిల్లాలోని 1,19,000 ఎకరాలకు సాగునీరు, 9,50,000 మంది జనాభాకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక చేశామన్నారు. వివిధ శాఖలలో అన్ని పథకాలను అందరి సహకారంతో నడపటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ వారి సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, జెసి గోపాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

తాళం వేసిన ఇంట్లో చోరీ

6 సవర్ల బంగారం, రూ.1.50 లక్షల నగదు అపహరణ

పరిశీలించిన క్లూస్ టీం సిబ్బంది

ప్రజాశక్తి-శింగరాయకొండ

తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన శింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు పంచాయతీ పరిధిలో వెంకటేశ్వర రాజుల కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రాజుల కాలనీలో నివసిస్తున్న జంపన ఆంజనేయరాజు దంపతులు వారం క్రితం ఇంటికి తాళం వేసి చెన్నై వెళ్లారు. ఆదివారం తిరిగి వచ్చేసరికి మెయిన్ డోర్ ఓపెన్ చేసి ఉంది. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో వస్తువులు చెల్లాచెదురై ఉన్నాయి. బీరువా తాళాలు పగలగొట్టి ఉండటంతో వారు దాచుకున్న రూ.1.50 లక్షల నగదు, 6 సవర్లు బంగారం చోరీకి గురైనట్టు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శింగరాయకొండ పోలీసు సిబ్బంది, క్లూస్ టీం సహాయంతో పరిశీలించి అనంతరం వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దగ్ధమవుతున్న బ్యారెన్లు

రెండు పొగాకు బ్యారెన్లు దగ్ధం

రూ.20 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని పెద్దకొత్త పల్లి పంచాయతీ పరిధిలో గల నరసాయపాలెం గ్రామంలో ప్రమాదవ శాత్తు రెండు పొగాకు బ్యారెన్లు శనివారం అర్ధరాత్రి దగ్ధం అయ్యాయి. వివరాల్లోకి వెళితే... గ్రామానికి చెందిన నల్లూరి బక్కయ్యకు చెందిన పొగాకు బ్యారెన్, నల్లూరి కన్యాకుమారికి చెందిన పొగాకు బ్యారెన్లు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పి వేశారు. సుమారు ఒక్కో బ్యారెన్‌కు రూ.10 లక్షలు నష్టం వాటిలినట్లు రైతులు తెలిపారు. విషయాన్ని పొగాకు బోర్డు అధికారులకు తెలియజేసినట్లు రైతులు చెప్పారు. అధికారులు తమను ఆదుకోవాలని వారు కోరారు.

అంత్యక్రియలను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

యల్లేష్ యాదవ్

పొదిలి మండలం సల్లూరులో ఈనెల 23న మృతి చెందిన వెంకటేశ్వర్లు యాదవ్ అంత్యక్రియలను అడ్డుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని యాదవ సంఘం అధ్యక్షుడు గుమ్మా యల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం పెద్ద దోర్నాలలోని శివసదన్‌లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యల్లేష్ యాదవ్ మాట్లాడుతూ అంత్యక్రియలు అడ్డుకున్న సంఘటనను ఖండిస్తున్నామన్నారు. పొదిలి సీఐ, ఎస్ఐ, తహశీల్దార్ అత్యుత్సాహం చర్య వల్ల ఈ ఘటనను దేశ వ్యాప్తంగా తీసుకెళ్తామన్నారు. సోమవారం జరిగే ఖర్మ కార్యక్రమాన్ని ఎవరైనా అడ్డుకంటే సహించేది లేదన్నారు. చనిపోయిన వ్యక్తి వంశస్తులే శ్మశానానికి స్థలం ఇస్తే అతని అంత్యక్రియలు చేస్తే అడ్డుకంటారా? అని ప్రశ్నించారు. సీఐ, ఎస్ఐ, తహశీల్దార్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

హామీలు అమలు చేయాలని బైకు ర్యాలీ

ప్రజాశక్తి-బాపట్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ రైతులకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, విద్యుత్తు ప్రైవేటీకరణ విషయంలో రైతు సంఘాలతో చర్చించి నిర్ణయం చేస్తామని, డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే నేటికీ రైతు సంఘాలతో చర్చించకపోవడం దారుణ మన్నారు. గత 56 రోజులుగా రైతు సంఘం నేతలు దీక్షలు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం చలించలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 14న చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దేశానికి వెన్నెముక రైతు అని ప్రచారం తప్ప ఆచరణలో రైతులకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మారుస్తున్నారని, పోరాటం చేసి సాధిం

బాపట్లలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చు కున్న 8 గంటల పని విధానాన్ని కూడా 14 గంటలుగా మార్చాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. కార్మిక హక్కులను హరించే విధంగా చట్టాలు మారుస్తుందన్నారు. దీనికి సంబంధిం చిన బిల్లు ఈ బడ్జెట్ సమావేశాల్లో పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని అదే జరిగితే దేశవ్యాప్తంగా కార్మికులు సమ్మె కూడా సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ కార్మిక కర్షిక ఐక్యతతోనే ప్రభుత్వ విధానాలు మార్చగలరని కార్మికులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయకులు బి. తిరుమలరెడ్డి, ఒ.లక్ష్మణ్ ,కె.శరత్ ,కె. రవి కిరణ్, ఎం.కొండయ్య, నాగేశ్వర రావు , కుమార్,తిరుపతిరెడ్డి , ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా కార్యదర్శి తిరుమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక , కర్షక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. గన్నవరం సెంటర్ వద్ద నుంచి నాగరాజు పల్లి సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. సహకార చట్టం విద్యుత్ బిల్లులను చట్ట సవరణ చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేసి, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి.కష్ణమూర్తి, పి. నాగేశ్వరరావు, జి. మోహన్ రావు, వై.రాంబాబు, బి. సూరిబాబు, పి. శివయ్య, నాగేశ్వరరావు, సాంబయ్య, శేషాద్రి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.హనుమంతరావు, బాబూరావు, ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నగదు బహుమతులు అందజేస్తున్న దాతలు

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-కారంచేడు

మండల పరిధిలోని స్వర్ణ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా కేలం రామకోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. పాఠశాల పూర్వపు విద్యార్థి ప్రొఫెసర్ తిరుమల శెట్టి రంగారావు ,వెంకటాద్రి మెమోరియల్ ద్వారా 6 నుంచి 10వ తరగతి వరకూ ప్రథమ ,ద్వితీయ, తతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.15000 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు కేలం రామ్మోహనరావు, ముద్రబోయిన సాంబయ్య , తిరుమలశెట్టి పోతురాజు, పూర్వ విద్యార్థి మొలబంటి వసంతరావు ,భూషయ్య ,నాగేశ్వరరావు, పూర్ణచంద్రరావు , కష్ణమూర్తి ,కటికి కష్ణకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు భవాని ప్రసాదు ,కేలమ్ శివరాం ప్రసాదు విద్యార్థులు పాల్గొన్నారు.

స్థల దాతలకు సన్మానం

ప్రజాశక్తి- ముండ్లమూరు


దాతలకు సన్మానం

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ముండ్ల మూరు ప్రాథమిక పాఠశాలలో పాఠశాలకు స్థలాన్ని ఇచ్చిన స్థలదాతలు మేదర మెట్ల వెంకటేశ్వర్లు, రాజ్యం దంపతులను స్కూల్ కమిటీ చైర్మన్ మేదరమెట్ల పెద్ద సోపారావు, హెచ్‌ఎం పద్మావతి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఎందరో మహానుభావులు అందులో మేదరమెట్ల పెద్ద నరసింహ ఒకరు అని హెచ్ ఎం పద్మావతి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, గ్రామ అభివద్ధి కోసం పాఠశాల నిర్మాణానికి 10 సెంట్లు స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన మేదరమెట్ల పెద్ద నరసింహ కుమారుడు మేదరమెట్ల వెంకటేశ్వర్లు రాజ్యం దంపతులను స్కూల్ కమిటీ చైర్మన్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సాలువాలు పూలదండలు తో ఘనంగా సన్మానించారు. ఆటలు, పాటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పులిహార, మిఠాయిలు, స్వీట్లు, చాక్లెట్లు విద్యార్థులు పంపిణీ చేశారు.

ఉత్తమ అధికారులను సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ అధికారుకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి బాపట్ల

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాపట్ల పురపాలక సంఘం అధికారులు, సిబ్బందికిగణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రశంసాపత్రాలు అందజేశారు. మున్సిపల్ ఇంజినీర్ కష్ణా రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.కరుణ , సీనియర్ అసిస్టెంట్ ఎం.ఉదయ గోపి , ఆఫీస్ సబార్డినేట్ బి.ప్రసాదరావు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ జి. రఘునాథ రెడ్డి అభినందించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అద్దంకి

స్థానిక కట్టకింద పాలెంకు చెందిన అత్తెవరపు మధుబాబు పోలీస్ రిక్రూట్మెంట్ ప్రిలిమ్స్ , ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. హైదరాబాద్‌లో మెయిన్స్‌కు శిక్షణ తీసుకొనేందుకు రూ.16వేల ఆర్థిక సాయాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ కష్టపడి చదివి పరీక్షలో నెగ్గి ఉద్యోగం సాధించి సమాజానికి సేవ చేయాలని మధుబాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఎజిపి వై .రమేష్ బాబు, పసుపులేటి ఆంజనేయులు, తాళ్లూరి బాబూరావు,తమ్మన శ్రీనివాసరావు, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నాయకులు, పోలీసు అధికారులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లెలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు పుట్టగుంట ఆదినారాయణ కుటుంబ సభ్యులు సహకారంతో ఎస్ఎఫ్ఐ- యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రేపల్లె పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థినులు 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరవచ్చునని తెలిపారు. హాస్టల్స్ ఉండే పేద విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె.సాయి ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎంవిబి.సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మట్లాడుతూ రాష్టంలో విద్యారంగం, ఉపాధ్యాయులు, విద్యార్థులుగా బాగుడలని ఎస్ఎఫ్ఐ- యుటిఎఫ్ ఆనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గిరికుమారి,ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు ఎం.సూర్యప్రకాష్, వై.నవీన్,హేమ నాగశ్రీ,ఆగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ఇసుకదర్శిలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం క్యాంప్ కార్యాలయంలో గోమాతలకు పూజలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, మద్దులూరి మాల కొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ, అరిమిల్లి రాధాకష్ణ, ముత్తముల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వైపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు పాల్గొని ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం...

ఎమ్మెల్యే ఏలూరి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గుంటూరు అమరావతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ ,గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, యూరాలజీ, రేడియాలజీ, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎకో ,స్కానింగ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

నోవా అగ్రిటెక్, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో

ఏలూరికి శుభాకాంక్షలు చెబుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ క్యాంపులో 1148 మంది వైద్యపరీక్షలు నిర్వహించారు. అందులో 216 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు.

వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ...

ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో 40 మంది వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీబాల వీరాంజనేయ చేతుల మీదుగా అందజేశారు. తెలుగు యువత, ఏలూరి క్యాంపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 210 మంది రక్తదానం చేశారు

గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్‌ను ఆవిష్కరించిన మంత్రి డోలా...

నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పిం చాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఏర్పాటుచేసిన గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ను మంత్రి డోలశ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, ప్రజలు

ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ...

పర్చూరు నియోజకవర్గ గ్రామీణ యువకులను శారీరకంగా మానసికంగా దఢంగా ఉంచాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్‌ను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని ప్రసాద్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలు ప్రారంభించారు. క్యాంప్ కార్యాలయంలో ఓపెన్ అవుట్‌డోర్ జిమ్ ను మంత్రులు చేతుల మీదుగా ప్రారంభించారు.

అవార్డు అందుకుంటున్న తహశీల్దారు రవిబాబు

ఉత్తమ తహశీల్దారుగా రవిబాబు

ప్రజాశక్తి- సంతమాగులూరు

సంతమాగులూరు తహశీల్దారు కె.రవి బాబు ఉత్తమ తహశీల్దారుగా ఎంపికయ్యారు. బాపట్లలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్, ఎస్‌పి తుషార్ డూడి చేతుల మీదుగా రవిబాబు ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. అదేవిధంగా వెలుగు ఏపిఎం టి. హనుమంతరావు ఉత్తమ ఏపిఎంగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పీడీ పద్మ చేతులు మీదుగా హనుమంతరావు అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. అవార్డు గ్రహీతలకు రెవెన్యూ అధికారులు, వెలుగు కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి 5
సోమవారం 27 జనవరి 2025

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన


స్కానింగ్ పరీక్షలు చేస్తున్న డాక్టర్ కనకదుర్గ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని శ్రావణి హాస్పిటల్‌లో డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ కనకదుర్గ ప్రతిఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత వైద్య సేవలందించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీలకు, మహిళలకు ఉచితంగా ఓపీతో పాటు స్కానింగ్‌లు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈద్గా ముఖద్వారం నిర్మాణానికి విరాళం

షేక్ నజీర్ అహ్మద్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, సామాజిక ఉద్యమకారుడు షేక్ నజీర్ అహ్మద్ స్థానిక తర్లుపాడు రోడ్డులోని రియాజులు ఈద్గా ముఖద్వారం, ప్రహరీ గోడ, మీనార్ నిర్మాణం కోసం తన సొంత నిధులు మూడు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఆదివారం నిర్మాణ పనులలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దువా కార్యక్రమం సందర్భంగా మైనార్టీ నాయకులు, సామాజిక ఉద్యమకారుడు షేక్ నజీర్ అహ్మద్‌ను పట్టణంలోని ముస్లిం సోదరులు అన్ని మసీదులకు చెందిన ముతవల్లీలు దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ గఫూర్, షేక్ కరిముల్లా, షేక్ షఫీ, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ మస్తాన్, పి. వాహిద్‌ఖాన్, షేక్ రఫీ, ఇమామ్‌సా, షేక్ మహబూబ్ బాషా, రహమాన్, అబ్దుల్లా, సలీం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ నూతన కమిటీ ఏర్పడింది. ఆదివారం నాడు ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో ఒంగోలు యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సీమాంధ్ర డ్రగ్ ట్రేడర్ ట్రేడర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డి కష్ణారెడ్డి, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కోశాధికారి సతీష్, సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2025 సంవత్సర కాలంలో యూనియన్ చేపట్టవలసిన అంశాలను ఈ సందర్భంగా చర్చించారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతరం సిహెచ్ చిరంజీవి కార్యదర్శిగా, ఐ కె కష్ణమోహన్ ఉపాధ్యక్షులుగా,ఎస్ కే జిలాని భాష, కాలం వెంకటరావు, సహ కార్యదర్శులుగా జె ఉదయ్ కిరణ్, గురవారావు కోశాధికారిగా వి ఆంజనేయులు మరో 10 మంది వర్కింగ్ కమిటీ సభ్యులతో నూతన కమిటీ ఏర్పడింది. సమావేశంలో పలువురు మెడికల్ రిప్రజంటేటివ్స్ పాల్గొన్నారు.

ఉత్తమ ఆర్డీవోగా గ్లోరియా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉత్తమ ఆర్డీవోగా బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా ఎంపిక య్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వెంకటమురళి ద్వారా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న ఆర్డీవో గ్లోరియా

అవార్డు అందుకుంటున్న కమిషనర్

ఉత్తమ కమిషనర్‌గా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అందించిన సేవలకు గానూ కలెక్టర్ తమీమ్‌అన్సారియా ద్వారా ఆయన ఉత్తమ అవార్డు అందుకున్నారు.

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి స్వామి

అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా పాలన

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి.. గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రం లభించిందన్నారు. రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయమ న్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని పేర్కొన్నారు.

గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డాక్టర్లు వంశీకృష్ణ, శాంతకుమారి

'శ్రీరామ్' హాస్పిటల్‌లో..

ఒంగోలు కలెక్టరేట్: ఒంగోలులోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ స్త్రీ మరియు ప్రసూతి వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు మరియు కీళ్లవ్యాధుల శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, ఫిజియోథెరపీ డాక్టర్ ఏడుకొండలు పాల్గొన్నారు.

మాతాశిశు వైద్యశాలలో..

రసూల్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న సూపరింటెండెంట్ వెంకట్రావు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని మాతా శిశు వైద్యశాలలో జాతీయ జెండాను హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన వైద్యులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పిడియాట్రిక్ హెచ్ఓడి డాక్టర్ సంధ్య, డాక్టర్ సతీష్, డాక్టర్ రసూల్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న తహశీల్దార్ చిరంజీవి, డిటి శ్రీనివాసులు

ఉత్తమ తహశీల్దార్‌గా చిరంజీవి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఉత్తమ తహశీల్దార్‌గా మార్కాపురం ఎమ్మార్వో కె.చిరంజీవి, ఉత్తమ ఉప తహశీల్దార్‌గా బి.శ్రీనివాసులు ఒంగోలులోని గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ద్వారా అవార్డు అందుకున్నారు. రాయవరం పంచాయతీ కార్యదర్శి ఎం.మోహన్‌రావు, మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ బుజ్జి, మండల ఏవో శ్రీనివాసులు, తహశీల్దార్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్..

దేశభక్తి గీతాలకు విద్యార్థుల నృత్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి, సినీ గీతాలకు హృద్యంగా నర్తించి ఆహూతుల మన్ననలు పొందారు. తొలుత ఒంగోలు సెయింట్ జేవియర్స్ విద్యార్థులు వందేమాతరం గీతానికి చక్కని అభినయం ప్రదర్శించారు. అన్నవరప్పాడు శ్రీ సూర్య విద్యానికేతన్ విద్యార్థులు 'పుణ్యభూమి నాదేశం నమో నమామి' సినీగీతానికి నృత్యం చేసి అలరించారు. కొప్పోలు డ్రీమ్స్ హైస్కూలు విద్యార్థుల 'జయహో' సినీ గీతానికి చేసిన నృత్యం ఆకట్టుకుంది. అపెక్స్ హైస్కూలు విద్యార్థులు హిందీ సినీ గీతానికి, గుంటూరు ఆక్స్‌ఫర్డ్ హైస్కూలు విద్యార్థులు మేమే ఇండియన్స్ సినీ గీతానికి, ఏపి మోడల్ హైస్కూలు విద్యార్థులు 'జగతి సిగలో జాబిలమ్మ వందనం' సినీగీతానికి చేసిన నృత్యాలు అలరించాయి. ఉత్తమ ప్రదర్శన చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన డ్రీమ్స్ హైస్కూలు, సింగరాయకొండ ఏపి మోడల్ హైస్కూలు, అపెక్స్ విద్యార్థులకు కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే బహుమతులు అందజేసి అభినందించారు.

వైభవంగా 'గణతంత్ర' వేడుకలు

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖల పనితీరును వివరిస్తూ ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

స్వాతంత్య్ర సమరయోధుల వారసులకు సన్మానం

దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్న జిల్లాకు చెందిన స్వాతంత్య్ర సమరయోధుల వారసులను ఘనంగా సత్కరించారు. ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు సంతోష్‌కుమార్, కరవది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, పర్వతం వెంకటేశ్వర్లు కుమారుడు రాంప్రసాద్‌ని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ఘనంగా సత్కరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ కవాతు సూపర్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కవాతు అద్భుతంగా సాగింది. పెరేడ్ కమాండర్‌గా ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు, హోమ్ గార్డ్స్, ఎన్‌సిసి క్యాడెట్లు, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడు ప్లాటూన్‌లు కవాతు నిర్వహించాయి. రిపబ్లిక్‌డే పెరేడ్‌ను అద్భుతంగా ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచిన 3వ ప్లటూను కమాండర్ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ అస్లాం(ఏఆర్), రెండో స్థానంలో నిలిచిన 7వ ప్లటూను కమాండర్ కె.శివనారాయణ (ఎన్‌సిసి) ఎస్‌యుఒ, 34(ఏ) బెటాలియన్ 3వ స్థానంలో నిలిచిన 4వ ప్లటూన్ కమాండర్ ఉమెన్ ఎస్సై

స్వాట్ టీమ్ మాక్ డ్రిల్

కష్ణ పావని(ఉమెన్)లకు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పి దామోదర్ బహుమతులు అందజేశారు.

పోలీసు జాగిలాల విన్యాసాలు అదుర్స్

విన్యాసాలలో భాగంగా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్‌కు చీటా, మ్యాగీ, జాకీ, రాజా జాగిలాలు గౌరవ వందనం చేశాయి. అనంతరం ఈ జాగిలాల విన్యాసాలు వీక్షకులను ఆశ్చర్యచకితులను చేశాయి.

అలరించిన స్వాట్ టీమ్ మాక్ డ్రిల్

ప్రకాశం జిల్లా పోలీస్ స్వాట్ టీం శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజల ప్రాణాలను కాపాడుటలో తమ విన్యాసాలను మాక్ డ్రిల్స్ ద్వారా ప్రదర్శించారు. తీవ్రవాదులు, సంఘవిద్రోహ శక్తుల నుండి ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, విఐపిలను బంధించినప్పుడు సాంకేతిక పరిజ్ఞానమైన డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శత్రువులు ఉంటున్నా ప్రదేశాన్ని గుర్తించటం, ఆ ప్రదేశానికి స్వాట్ కమాండోలు చేరుకొని, చాకచక్యంగా శత్రువులను హతమార్చి ప్రముఖులను ఎలా రక్షిస్తారో డెమో ద్వారా అద్భుతంగా ప్రదర్శించారు.

అగ్ని ప్రమాదాలపై డెమో ప్రదర్శన

అగ్ని ప్రమాదం/విపత్కర పరిస్థితుల్లో స్పందించే విధానం, ఎలా రక్షించుకోవాలనే విషయాలపై అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు.

స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు

స్టాల్స్‌ను సందర్శిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ

సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న అతిథులు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జెండాకు వందనం చేస్తున్న డిఎస్పీ బి లక్ష్మీనారాయణ

జెండా వందనం చేస్తున్న తాళ్లూరు ఎంపిడిఓ హనుమంతరావు

ప్రజాశక్తి-దర్శి

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డిఎస్పీ కార్యాలయం వద్ద డిఎస్పి బి లక్ష్మీనారాయణ జాతీయ జెండా ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు పంచారు. తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఎంఇఓ కాగల రామయ్య, మున్సిపల్ కమిషనర్ వై మహేశ్వరరావు, జడ్జి శివశంకర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ గౌస్ మొహిద్దిన్ వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగుర వేశారు. జైల్‌లో జైలర్ వెంకటరమణ, కెవికెలో రమేష్, ఏఆర్ఎస్‌లో సంధ్యారాణి జాతీయ జెండా ఎగరవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంచారు. అవార్డులు వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

తాళ్లూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఇన్‌చార్జి ఎంపిడిఓ హనుమంతరావు ఎగరవేశారు. ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌ప టిసి మారం వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఇన్‌చార్జి తహశీల్దార్ ఇమ్మానియేల్‌రాజు, ఎంఇఓ జి సుబ్బయ్య, ఎస్ఐ మల్లికార్జునరావు వారివారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయ వద్ద ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎవరు వేయగా సర్పంచులు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ప్రధానోపాధ్యా యులు, కరస్పాండెంట్లు ఎగరవేశారు. సరస్వతి విద్యా సంస్థల వద్ద ఆ సంస్థ కరస్పాండెంట్ ఆవుల రమణారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. టిడిపి అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఆర్ వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సిఎస్.పురం : మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లోనూ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. తహశీల్దార్ వెంకటేశ్వర్లు, కెజిబివి ప్రిన్సిపాల్ రేష్మ, టిడిపి కార్యాలయంలో సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి జాతీయ జెండాను ఎగుర వేశారు. కదిరి బాబు రావు విద్యాసంస్థల్లో కళాశాల డీన్ వీరన్న జాతీయ జెండా ఎగుర వేశారు. అయ్యలూరివారిపల్లి ప్రాథమిక పాఠశాల లో సర్పంచ్ ముత్యాల భారతి, నారాయణరెడ్డి, వైసిపి నాయకులు భూమిరెడ్డి వెంకట్‌రెడ్డి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

కొనకనమిట్ల : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ, ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, తహశీల్దార్ ఆవుల సురేష్, ఎస్ఐ టి రాజ్‌కుమార్, వైద్యాధికారి ఎస్పీ బాలయ్య, ఎంఇఓలు డాంగే షరీఫ్, బరిగే నరసింహారావు, గొట్లగట్టు వైద్యశాలలో వైద్యాధికారి వి నరేంద్ర, విద్యుత్ ఏఇ బ్రహ్మం, పాఠశాలలో సుజాత, గాయం కాశిరెడ్డి, పిఎంసి చైర్మన్ రూతు, కృపారావు, కొనకనమిట్ల, గొట్లగట్టు పశువైద్యశాలల్లో అమూల్య, వి రాజ్యలక్ష్మి, వెలుగొండ గురుకుల కళాశాల్లో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, నాగంపల్లి లో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపిటిసి కొండ్రు వెంకటేశ్వర్లు, హెచ్ఎం వెంకటేశ్వరనాయక్, చైర్మన్ బాలయ్య, రేగడపల్లిలో హెచ్ఎం రామాంజనేయులు, వెలుగు ఎపిఎం సుధాకర్‌రావు, సర్పంచ్ బూదాల జోసెఫ్ కమలాకర్‌రావు, పెదారికట్ల, చిన్నారికట్లలో హెచ్ఎం కోటిరెడ్డి, నరసింహారావు, గొట్టగట్టు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. చిన్నారికట్లలో 10వ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన ఆర్తి నరేష్, ఎస్ పోలమ్మ ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు.

జెండా ఎగురవేస్తున్న సిఎస్‌పురం తహశీల్దార్ వెంకటేశ్వర్లు

జెండా ఎగురువేస్తున్న కెకెమిట్ల ఎంపిడిఓ ఈశ్వరమ్మ

అధికారులకు ఉత్తమ సేవా అవార్డుల అందజేత

కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డిఎల్డిఓ కె శ్రీనివాసరెడ్డి, పొదిలి తహశీల్దారు ఎంవి కృష్ణారెడ్డి, పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్ఐ వేమన, దర్శి సిఐ వై రామారావు, కొనకనమిట్ల వెలుగు కోఆర్డినేటర్ సాయిలు, సిఎస్.పురం క్లస్టర్ వెలుగు సీసీ సుబ్రహ్మణ్యం, తిమ్మారెడ్డిపల్లి విఆర్ఓ గోనసాని బాదుల్లా, వెలిగండ్ల జోయల్ రాజు, సిఎస్‌పురం కనపర్తి పద్మనాభం

ప్రజాశక్తి-కనిగిరి

ఒంగోలు కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిఎల్డిఓ కే శ్రీనివాసరెడ్డి కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆయనను స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

పొదిలి : స్థానిక రెవెన్యూ, పోలీస్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు ఉత్తమ సేవా పత్రాలు అందుకున్నారు. తహశీల్దారు ఎంవి కృష్ణారెడ్డి, రిసర్వే డిప్యూటీ తహశీల్దారు ఎస్ శివరామ ప్రసన్న, సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్ఐ వి వేమన, ఏఎస్ఐ టివి సత్యనారాయణ, ఉపాధి హామీ పథకం ఈసి వరికుంట్ల శివకుమార్ ఒంగోలులో జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

దర్శి : సిఐ వై రామారావు బెస్ట్ సిఐగా అవార్డు అందుకున్నారు. ఘణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ సిఐగా అవార్డు అందుకున్నారు. స్థానిక ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త పి సంధ్యారాణి ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు.

కొనకనమిట్ల : స్థానిక వెలుగు కార్యాలయంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం చేపడు తున్న అనేక కార్యక్రమాలు, పొదుపు గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరుకు, కొత్త గ్రూపులు ఏర్పాటుకు, శ్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్ నిధులు రికవరీలోనూ మంచి ప్రతిభ చూపిన సాయిలుకు జిల్లా ఉత్తమ కమ్యూనిటీ కోఆర్డినేటర్ అవార్డుకు ఎంపికయ్యారని వెలుగు ఏపిఎం సుధాకరరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో వెలుగు పిడి తేళ్ల రవికుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, అవార్డును అందజేశారు. మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ ఓ సుధాకర్‌రావు, హెచ్‌ఆర్‌డి పిఎం సుభాషిని పాల్గొన్నారు. ఏపిఎం సుధాకరరావు, సమైక్య అధ్యక్షురాలు ఎంబడి ఈశ్వరమ్మ, సిసి లక్ష్మిరెడ్డి, ఇఓఏలు, సిబ్బంది అభినందించారు.

సిఎస్.పురం : వెలుగు ప్రాజెక్టు ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిఎస్.పురం క్లస్టర్ వెలుగు సీసీగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యం ఉత్తమ సిసిగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ తమిమ్ అన్సా రియా చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఆయనను వెలుగు సిబ్బంది, విఓఏలు అభినందించారు.

హనుమతునిపాడు : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు గాను కలెక్టర్ తమీమి అన్సారియా చేతుల మీదుగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండలంలోని తిమ్మారెడ్డిపల్లి విఆర్ఓ గోనసాని బాదుల్లా ఉత్తమ రెవిన్యూ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. షేక్ నాగూర్ మీరావలి ఉత్తమ గ్రామ రెవెన్యూ సహాయకునిగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

వెలిగండ్ల : మండలంలోని నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా 2024 ఆర్థిక సంవత్సరానికి కూలీలకు ఉపాధి పని కల్పించడంలో ప్రగతి చూపించి నందుకు జోయల్ రాజు అవార్డు అందుకున్నాడు. కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులు మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అంఅందజేశారు. పండ్ల మొక్కల రైతులను గుర్తించి 70 ఎకరాల్లో పండ్ల మొక్కలు సాగు చేయించినందుకు, కమ్యూనిటీ ప్లాంటేషన్స్, మిని గోకులాలు తదితర పనులను ప్రగతి పథంలో నిర్వహించడంలో చేసిన కృషిని గుర్తించి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందజేశారు.

సిఎస్ పురం రూరల్ : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కనపర్తి పద్మనాభం ఉత్తమ అధికారిగా ఒంగోలులో ఆదివారం జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న పద్మనాభంకు తహశీల్దారు కార్యాలయం సిబ్బంది అభినందన తెలిపారు.

షర్మిలను కలిసిన కాంగ్రెస్ ఇన్‌చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి

షర్మిలను కలిసిన కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-తాళ్ళూరు

కాంగ్రెస్ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆదివారం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డిను కలిశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు, ప్రజాసమస్యల గురించి ఆమెతో చర్చించినట్లు ఆయన తెలిపారు.

గౌతమి వేడుకల్లో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీగౌతమి విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

శ్రీగౌతమి విద్యాసంస్థలు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆ విద్యా సంస్థల అధినేత కనుమర్ల గుండారెడ్డి మాట్లాడుతూ గౌతమిలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో స్థిరపడ్డారని అన్నారు. ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లుగా పని చేస్తు తమ సంస్థలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టారన్నారని అన్నారు. 200 అడుగులు జాతీయ జెండాతో ర్యాలి నిర్వహించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరినీ ఆకట్టుకుంది. ఈ జెండాను స్థానిక డిఎస్పీ బి లక్ష్మీనారా యణ ప్రారంభించారు. సందర్భంగా చిన్నారులు ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రబాబు, ప్రధానోపాధ్యాయులు అక్కిశెట్టి పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ మునీర్

వ్యాధుల పట్ల అవగాహన

ప్రజాశక్తి-సిఎస్.పురం

పశువుల్లో సోకే వ్యాధులు పట్ల పోషకులు అవగాహన కలిగి ఉండాలని పశు వైద్యాధికారి మునీర్ తెలిపారు. మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఆదివారం పశు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 400 గేదెలు, గొర్రెలు, పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. సన్న జీవాల్లో ప్రబలుతున్న వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ముందుగా వ్యాధులు రాకుండా అన్ని వ్యాధులకు సంబంధించిన టీకాలు వేయించుకోవాలని తెలిపారు. అన్ని రకాల టీకాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఖాదర్బీ, బుజ్జి, టిడిపి నాయకులు షేక్ రజ్జబ్‌భాష, బాలకేశవరెడ్డి, కాశయ్య, నాయబ్‌రసూల్, పశు వైద్య సహాయకులు అమృత గౌసియా, నూర్జహాన్, శివనారాయణ, వెంకట్, నవీన్, వినీత్‌బాబు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

చీరాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ఎందరో వీరుల త్యాగ ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అమర వీరుల స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవం మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, చైర్‌పర్సన్ జంజనం శ్రీనివాస రావు, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీను,అధికార సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా రెవెన్యూ కార్యలయంలో తహశీల్దారు గోపికృష్ణ జెండా ఆవిష్కరించారు.

బాపట్ల : బాపట్ల వ్యవసాయ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సిసి కెడెట్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలకు పతకాలు అందజేశారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ బి. ప్రసూన రాణి, ఎన్‌సిసి అధికారి జి.వినయ్ కుమార్, ఇన్‌ఛార్జి ఫిజికల్ డైరెక్టర్ పి. మోహన్ రావు,విశ్రాంత ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్‌జిఒ హోంలో నాలుగో తరగతి ఉద్యోగులత సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ ఎన్. జాన్ మోహన్ కుమార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు ,వై.భాస్కరరావు పాల్గొన్నారు.

అద్దంకి : గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీసు స్టేషన్ వద్ద సిఐ సిఐ ఆర్యాధుల సుబ్బరాజు జెండాను ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర దత్తు, జ్యోతి చంద్రమౌళి, తాళ్లూరి బాబూరావు, లక్కరాజు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చిన్నగంజాం : మండల పరిధిలోని కడవకుదులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కుర్రా రామారావు జండా ఎగుర వేశారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమా సుబ్బారావు, గ్రామ సర్పంచి జి. శివకుమారి, ఎస్ఎంసి చైర్మన్ జి. రామ కష్ణారెడ్డి డి. లింగమూర్తి పాల్గొన్నారు.

కొల్లూరు : గణతంత్ర దినోత్సవ సందర్భంగా తోకలవాని పాలెం పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఈ పంచాయతీ కార్యదర్శి పి.శివ బాబు, గ్రామ సర్పంచి టి. కృష్ణమోహన్ ఆవిష్కరించారు. గత సెప్టెంబర్‌లో వరదల కారణంగా కొల్లూరు, బట్టిప్రోలు మండలాల్లోనే లంక గ్రామాల ప్రజలకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డైరెక్టర్ అల్లాడి దేవకుమార్‌కు రిపబ్లిక్ డే సందర్భంగాజిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తోకలవానిపాలెం గ్రామ సర్పంచి టి.కృష్ణమోహన్ అవార్డు గ్రహీత దేవకుమార్‌కు అభినందనలు తెలిపారు.

నిజాంపట్నం : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎన్.నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, ఇఒపిఆర్‌డి ఎం.రవిశంకర్, ఎంపిటిసి నాజర్ ఖాన్ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు షాకీర్ పాషా, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ కె.తిరుపతిరావు, నిజాంపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒలు ఆర్.శోభాచంద్, శేషు గోపాలం, పల్లపట్ల ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ అనసూయ జండా ఆవిష్కరించారు.

ముండ్లమూరు : గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు ఎల్. లక్ష్మీ నారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జనార్ధన్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వై. నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ జాస్మిన్, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు, కస్తూరిబాగాంధీ విద్యాలయంలో ఎస్ఒ ఆవుల సునీత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సంకర సునీత, ఎంఇఒ-2 వెంకటేశ్వర్లు. ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్‌వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు పాల్గొన్నారు.

చిన్నగంజాం : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు జి. పభాకర్‌రావు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద శ్రీనివాసమూర్తి, కడవకుదురు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి శివకుమారి, చిన్నగంజాం పంచా యతీ కార్యాలయం వద్ద సర్పంచి రాయని ఆత్మరావు జెండా ఎగుర వేశారు.

మేదరమెట్ల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొరిశపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి సాదినేని ప్రసన్నకుమారి, ఎంపిడిఒ ఆర్. రాజేశ్వరి జెండాను ఆవిష్క రించారు .అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల్లో జెండాను ఎగరవేశారు.

యద్దనపూడి : గణతంత్ర దినోత్సవం ఘనంగా ర్వహిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మినారాయణ మాట ్లాడుతూ పూర్తి స్వాతంత్ర్యం పొంది ప్రజలు అభివద్ధి వైపు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజనీ, కార్యదర్శులు పాల్గొన్నారు.

వేటపాలెం : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు పి. పార్వతి జెండా ఎగరవేసి రిపబ్లిక్ డే ప్రత్యేకత గురించి తెలిపారు రామన్నపేట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి కందేటి రమణ జండా వందనం జెండా ఆవిష్కరించారు. పందిళ్ళపల్లి, వేటపాలెం జిల్లా పరిషత్ హై స్కూళ్లలో హెచ్‌ఎంలు ఎం.శేఖర్ రావు, మణి సత్యనారాయణ జండా ఎగరవేశారు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు జెండా ఎగరవేశారు. విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఇఒ జెవి. సుబ్బయ్య జండాను ఎగరవేశారు

వేమూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు సుశీల జాతీయ జెండాను ఆవిష్కరించారు. భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు శ్రీనివాసరావు జెండా ఆవిష్కరిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి. లలిత కుమారి,జడ్‌పిటిసి ఉదయ్ భాస్కరి, ఎంపిడిఒ ఎస్. వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. బట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివయ్య జండాను ఆష్కరించారు.

పర్చూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని ఈ సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి జెండాను ఆవిష్కరించారు. . రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు పి. బ్రహ్మయ్య గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ వసతి గృహం విద్యార్థినులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ సుభద్ర జండాను ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద డిఇ రమేష్ బాబు జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మాల్యాద్రి, పర్చూరు రోటరీ గంగ వద్ద రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ జెండాను ఆవిష్కరించారు.

పంగులూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ స్వరూప రాణి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు పి.సింగారావు, సచివాలయం వద్ద సెక్రెటరీ బి .రాంబాబు, పిహెచ్‌సి వద్ద డాక్టర్ బాల రాజేశ్వరి, హైస్కూల్ వద్ద హెచ్‌ఎం రమాదేవి, వివిధ పాఠశాల వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాలు ఎగరవేశారు.

అమతలూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మూల్పూరు గ్రామంలో వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న సిసి శ్రీనివాసరావు

ఉత్తమ సిసిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -అద్దంకి

అద్దంకి మండలం మోదేపల్లి క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ తుళ్ళూరి శ్రీనివాసరావు ఉత్తమ సిసిగా ఎంపికయ్యాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పోట్లూరి పద్మ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. అవార్డు గ్రహీత శ్రీనివాసరావుకు ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పద్మ, ఎంపిపి కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్, డిపిఎం, సిసిలు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న ఆర్ఐ మోనిక

ఉత్తమ ఆర్ఐగా మోనిక

ప్రజాశక్తి -చెరుకుపల్లి

చెరుకుపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి మోనిక ఉత్తమ ఆర్ఐగా ఎంపికయ్యారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మోనిక ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్ఐ మోనికను తహశీల్దారు పద్మావతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందించారు.

అవార్డు అందుకుంటున్న సుధారాణి

ఉత్తమ డీటీగా సుధారాణి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు డిప్యూటీ తహశీల్దారు సుధారాణి ఉత్తమ డిప్యూటీ తహశీల్దారుగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా సుధారాణి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సుధా రాణికి కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

హెచ్‌ఎం, విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు


హెచ్‌ఎం, విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామీణ ప్రాంతంలోని పాఠశాలకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి, వారిని విజ్ఞాన వంతులుగా తీర్చి దిద్దుతున్న, కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనితను జిల్లా కలెక్టర్ వెంకట మురళి సత్కరించారు. బాపట్లలో ఆదివారం నిర్వహించి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ అనితను అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఇదే పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు పంచుమర్తి భవ్య శ్రీ, బత్తుల వేదశ్రీను కూడా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఓజోన్ దినోత్సవ సందర్భంగా పోస్టర్ ప్రజెంటేషన్‌లో భవ్యశ్రీకి నేషనల్ లెవెల్ లో మొదటి బహుమతి వచ్చింది. వైల్డ్ లైఫ్ ఫ్రిజ్లో బత్తుల వేదశ్రీకి జాతీయ స్థాయిలో మూడో బహుమతి వచ్చింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, విద్యార్థినులు వేదశ్రీ, భవ్యశ్రీని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోలి సంధ్య, ఉపాధ్యక్షుడు రావుల వెంకట నరసింహారావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.


అవార్డు అందుకుంటున్న ఫణికుమార్

ఉత్తమ ఆర్ఐగా ఫణికుమార్

ప్రజాశక్తి-భట్టిప్రోలు : భట్టిప్రోలు ఆర్ఐ ఫణికుమార్ ఉత్తమ ఆర్ఐగా ఎంపికయ్యారు. బాపట్లలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా ఫణికుమార్ ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకునాడు. అదేవిధంగా వేమూరు ఎస్ఐ రవికృష్ణ ఉత్తమ ఎస్ఐగా ఎంపికయ్యాడు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్‌పి తుషార్ దూడి చేతుల మీదుగా రవికృష్ణ ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్ఐ ఫణికుమార్‌ను రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐకు పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

అవార్డు అందుకుంటున్న ఎడిఎ మోహనరావు

ఉత్తమ ఎడిఎగా మోహనరావు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మోహనరావు ఉత్తమ ఎడిఎగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగాజిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదుగా మోహనరావు ఉత్తమ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఉత్తమ అవార్డు అందుకున్న మోహనరావుకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి..

గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ జె.వెంకట మురళి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖల నేతృత్వంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ, వినియోగదారుల వ్యవహారాలు,ఆహార మరియు పౌర సరఫరాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్ శాఖ, చేనేత జోలి శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, రహదారులు భవనాలు మరియు పంచాయతీరాజ్ శాఖ, జిల్లా మహిళా మరియు సంక్షేమ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ మరియు శిక్షణభివద్ధి శాఖలు సంయుక్తంగా, పశుసంవర్ధక మరియు మత్స్యశాఖలు సంయుక్తంగా స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివద్ధి పనులపై ఏర్పాటుచేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చిన ప్రజలు, విద్యార్థులు స్టాల్స్‌ను ఆసక్తిగా తిలకించారు. ఆయా శాఖలచే ఏర్పాటు చేయబడిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తిలకించారు. సదరు శాఖలు స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులపై సమగ్రంగా విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాగా ప్రదర్శించిన స్టాల్స్ లో ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు మొదటి బహుమతి, వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ కు ద్వితీయ బహుమతి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌కు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు కలిపి తతీయ బహుమతి లభించగా సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రశంస పత్రాలను అందచేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శనలో ప్రథమ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం

ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ జాగిలాల ప్రదర్శన

పోలీస్ జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రైగర్ జాగిలం అతిథికి గౌరవ వందనం సమర్పించి బొకే ఇచ్చిన విధానం, షాడో జాగిలం వ్యక్తి చెమట వాసన ద్వారా అతడి కర్చీఫ్ కనిపెట్టిన విధానం, దొంగతనం చేసి పారిపోయి గ్యాలరీలో ప్రేక్షకుల మధ్య కూర్చున్న వ్యక్తిని గుర్తించిన విధానం, హర్డిల్ జంప్, ఫైర్ జంప్ విన్యాసాలు, బిట్టు జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్స్ గుర్తించిన విధానం కేసుల చేదనలో జాగిలాల పాత్ర కళ్లకు కట్టినట్లు వివరించాయి. పోలీస్ శాఖకు చెందిన 67 మంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఏ.ఓ., 4 గురు డిఎస్పీ లు, 9 మంది సీఐ స్థాయి అధికారులు, 7 గురు ఎస్.ఐ స్థాయి అధికారులు, 43 మంది పోలీస్ సిబ్బంది, ముగ్గురు డిపిఓ సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్‌లో..

పేదరికం లేని ప్రాంతంగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దడానికి తన వంతు కషి చేస్తానని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా స్థానిక జిల్లా కలెక్టరేట్లో ఆదివారం జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసు వందనం స్వీకరించారు.

గౌరవ వందనం చేస్తున్న జాగిలంతో కలెక్టర్ వెంకటమురళి

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, పోలీస్ శాఖ సిబ్బంది,జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో..

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఆర్.ఐ లు శ్రీనివాస రెడ్డి, శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గానూ కలెక్టర్ వెంకటమురళి ద్వారా అవార్డులు అందుకుంటున్న ఐ అండ్ పిఆర్ కిరణ్‌కుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ ఉమా, జిల్లా ఉద్యానశాఖ అధికారి జెన్నమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాజదెబోరా, డిఎంహెచ్ఓ విజయమ్మ, మైనింగ్ ఏడీ రాజేష్‌కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఆంజనేయులు

నిధుల కొరత లేదు..

- సొంతింటి కలను సాకారం చేసుకోవాలి..
- జిల్లాలో 17,581 పెండింగ్ గృహాలు
- హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సొంత ఇంటి కల సాకారం చేసుకునేందుకు లబ్ధిదారులు పెండింగ్ గహాలను సత్వరం నిర్మించుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీనివాస ప్రసాద్ సూచించారు. ఎప్పటి బిల్లులు అప్పుడు చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న గహాలను సత్వరం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని అంటున్న ఆయనతో 'ప్రజాశక్తి' ముఖాముఖి..

ముఖాముఖి

వివిధ దశల్లో 17,581 గృహాలు..

1.0 (వన్ పాయింట్ జీరో) పిఎంఎవై పథకం కింద గృహాలు మంజూరై నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులు 17,581 మంది వున్నారు. ఈ పథకం త్వరలో ముగియనున్నందున లబ్ధిదారులు సత్వరం పనులు పూర్తి చేసుకోవాలి. ఈ పథకం కింద రూ 1.80 లక్షలు ఇస్తున్నాం. జాప్యం చేస్తే కూలి రేట్లు, మెటీరియల్ రేట్లు పెరిగి, గహ నిర్మాణం భారమవుతుంది. లబ్ధిదారులకు రూ.267 లెక్కన 90 సిమెంట్ బస్తాలు, కేజీ రూ.70 వంతున 480 కిలోల ఇనుము సబ్సిడీ ధరలకు లబ్ధిదారులకు అందిస్తాం. అంతేకాకుండా ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లిస్తాం. నిర్మాణం పూర్తయిన వెంటనే లబ్ధిదారులు సచివాలయ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలవాలి.

24,400 గృహాలు పూర్తి..

జిల్లాలో పీఎం ఏవై అర్బన్ బిఎల్‌సి పథకం కింద 63279 గహాలు, పి ఎం ఏ వై గ్రామీణ్ పథకం కింద 916 గహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 24,400 గహాల నిర్మాణం పూర్తయింది. పిఎంఎవై ఎన్టీఆర్ నగర్ లేఔట్లు 589 ఉండగా వీటికి సంబంధించి 41,737 గహాలు మంజూరయ్యాయి. వీటిలో 5,369 గహాలు పూర్తయ్యాయి. మరో 13,189 గహాలు వివిధ దశలో ఉన్నాయి. పీఎం జన్మన్ పథకం కింద 668 గహాలు మంజూరయ్యాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే చెంచులకు నిర్దేశించిన ఈ పథకంలో లబ్ధిదారునికి రూ.2.39 లక్షల చొప్పున చెల్లిస్తాం. ఈ పథకానికి సంబంధించి పుల్లలచెరువు 231, ఎర్రగొండపాలెం 179, పెద్దదోర్నాల 176, పెద్దారవీడు 12, గిద్దలూరు 5, మార్కాపురం, అర్ధవీడు 4 చొప్పున మంజూరయ్యాయి. వీటిలో 91 గహాల నిర్మాణం సాగుతోంది.

నూతన గృహాలకు దరఖాస్తులు

గ్రామీణ ప్రాంతంలో ఇల్లు నిర్మించ తలపెట్టిన పేదలు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులబాటు ఉంది. నివాస ప్రాంతంలో కనీసం 340 చదరపు అడుగుల నుంచి 750 చదరపు అడుగుల తగ్గకుండా నివాస స్థలమున్న లబ్ధిదారులు ఆయా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. ప్రాధాన్యత క్రమంలో వారికి గహాలు మంజూరు చేస్తాం.

2026 మార్చికి 100 శాతం లక్ష్యంగా..

వివిధ దశల్లో ఉన్న గహాలను మార్చి 2026 లోగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బేస్మెంట్ స్థాయి నుంచి రూఫ్ లెవెల్ దశలో ఉన్న గహాలను పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. దీనికి సంబంధించి కలెక్టర్ తమీమ్ అన్సారియా మండల స్థాయిలో టీములను నియమించారు. మండలాల్లో అసిస్టెంట్ ఇంజనీర్‌తో పాటు ఎంపీడీవో, ఏపీవో, ఏపీఎం నేతత్వంలో కమిటీ గహనిర్మాణాల ప్రక్రియను పర్యవేక్షిస్తోంది. నిర్మాణాల గురించి జిల్లా కలెక్టర్ ప్రతివారం ఆ కమిటీలతోనూ, స్పెషలాఫీసర్లతోనూ రివ్యూ చేస్తున్నారు. వంద రోజులు టార్గెట్‌గా పనిని ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు చర్యలు రూపొందించాం. నూరు శాతం నిర్మాణాలు పూర్తయ్యే దిశగా కృషి సాగుతోంది.